**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేది:12.04.2026** **సమయం:18.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. మహిళా సాధికారత గురించి మాట్లాడే పార్టీలన్నీ పార్లమెంట్‌లో, నారీశక్తి వందన్ అధినియం’బిల్లుకు మద్దతివ్వాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు.
2. సిద్దిపేట జిల్లా నర్మెట్టలో 210 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించనున్న బయో ఫ్యూయల్ ఫ్యాక్టరీ మొదటి దశ నిర్మాణ పనులకు మంత్రి శ్రీధర్ బాబు ఈరోజు శంకుస్థాపన చేశారు
3. మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలంలో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాన్ని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఈరోజు ప్రారంభించారు.
4. ప్రముఖ గాయని ఆశా భోంస్లే మరణం పట్ల రాష్ట్ర సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.

..........................................................................

**బండి సంజయ్:**

మహిళా సాధికారత గురించి మాట్లాడే పార్టీలన్నీ పార్లమెంట్‌లో, నారీశక్తి వందన్ అధినియం’బిల్లుకు మద్దతివ్వాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు. మహిళా రిజర్వేషన్ బిల్లుతో 33 శాతం రిజర్వేషన్లు వస్తాయన్నారు. రాజకీయాలకు అతీతంగా బిల్లుకు మద్దతివ్వాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు. ఈ బిల్లుతో, తెలంగాణ అసెంబ్లీలో 60 మంది మహిళలకు అవకాశాలు లభిస్తాయని బండి సంజయ్ అన్నారు.

.......డెస్క్

**మహిళాబిల్లు** :

చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే బిల్లు దేశ చరిత్రలో ఒక చారిత్రాత్మక ఘట్టమని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, ఈరోజు నిజామాబాద్ బిజెపి కార్యాలయంలో అన్నారు. దేశ ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేసే కీలక నిర్ణయం ఇదని తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ధర్మపురి అరవింద్...

**...........సౌండ్ బైట్ ధర్మపురి అరవింద్ ......**

–పిటిసి, నిజామాబాద్

**సిద్దిపేట-శ్రీధర్ బాబు:**

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో 210 కోట్ల రూపాయలతో నిర్మించనున్న జూనో జ్యూల్ బయో ఫ్యూయల్ ఫ్యాక్టరీ మొదటి దశ నిర్మాణ పనులకు మంత్రి ఈ రోజు శంకుస్థాపన చేశారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

–పిటిసి, సిద్దిపేట

**డిజిపి –శివధర్ రెడ్డి:**

మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలంలో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాన్ని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణకు సంకేతంగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ డీజీపీ.....

**(సౌండ్ బైట్...డీజీపీ శివదర్ రెడ్డి)**

..పిటిసి , మంచిర్యాల

**డిజిపి- అసిఫాబాద్ :**

అసిఫాబాద్ జిల్లాలో రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ఈరోజు పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. రెబ్బెనలో పాత పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన లైబ్రరీని ,జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ పోస్ట్ వద్ద ఏర్పాటుచేసిన హెల్మెట్ చౌక్ ను డిజిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అభివృద్ధి కోసం పోలీసులు కృషి చేస్తున్నట్లు తెలిపారు. లైబ్రరీని వినియోగించుకొని యువత ఉన్నత స్థానాలు సాధించాలని ఆకాంక్షించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.. అనంతరం జోడేఘాట్ లో పోలీసుల ఆధ్వర్యంలో కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళ్లారు. డిజిపి పర్యటన నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

–పిటిసి, అసిఫాబాద్

**ఆశా భోంస్లే సంతాపం:**

ప్రముఖ గాయని ఆశా భోస్లే మరణం పట్ల రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. "ఆశా భోస్లే మరణం కేవలం సినీ రంగానికే కాకుండా, యావత్ సంగీత ప్రపంచానికి తీరని లోటు అని మంత్రి తమ సంతాప సందేశంలో పేర్కొన్నారు.. ఏడు దశాబ్దాలకు పైగా వేల సంఖ్యలో పాటలు పాడి, సంగీత ప్రియులను అలరించిన ఆమె గొంతు అమరం అంటూ కీర్తించారు. సంగీత రంగంలో ఆమె సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ఆమెను 'దాదాసాహెబ్ ఫాల్కే', 'పద్మ విభూషణ్' వంటి అత్యున్నత పురస్కారాలతో గౌరవించిందని ఆయన గుర్తు చేశారు. భవిష్యత్ తరాలకు ఆమె గొప్ప స్ఫూర్తి ప్రదాత అని మంత్రి పేర్కొన్నారు.

–ప్రెస్ నోట్

**ఇంటర్ ఫలితాలు -నిజామాబాద్**

నిజామాబాద్ జిల్లాలో సీనియర్ ఇంటర్ ఫలితాల్లో 66.19శాతం, జూనియర్ ఇంటర్ ఫలితాల్లో 56.64శాతం ఉత్తీర్ణత నమోదైందని జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపూడి రవికుమార్

తెలిపారు. ఇందులో బాలికలు 84.శాతానికిపైగా ఉత్తీర్ణత సాధించగా, బాలురు 55శాతానికిపైగా ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. గత ఏడాది కంటే ఈ సారి జిల్లాలో ఉత్తీర్ణత శాతం పెరిగిందని తెలిపారు.

-పిటిసి,నిజామాబాద్

**ఇంటర్ – నిర్మల్:**

ఇంటర్ పరీక్ష ఫలితాలలో నిర్మల్ జిల్లా విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో, నిర్మల్ జిల్లా, 62.93 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్ర స్థాయిలో 12 వ ర్యాంక్, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 73.43 శాతం ఉత్తీర్ణతో 13 వ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు.

– పిటిసి, నిర్మల్

**ఆది శ్రీనివాస్ :**

గ్రామాలలో దశలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు.. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం, వేములవాడ రూరల్ మండలం లోని నూకలమర్రి, వేములవాడ పట్టణంలోని, 5,10 వార్డులలో ఇందిరమ్మ ఇండ్లను ఆది శ్రీనివాస్ ప్రారంభించారు.

–పిటిసి, రాజన్నసిరిసిల్ల.

**బడ్జెట్ క్వెస్ట్ :**

హైదరాబాద్ సమీపంలోని కన్హా శాంతి వనంలో ఈనెల 12 , 13 తేదీలలో నిర్వహించనున్న "మేరా యువ భారత్" కార్యక్రమానికి సంగారెడ్డి ప్రభుత్వ తారా కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపారు.

-పిటిసి,సంగారెడ్డి.

**రఘునందన్ ప్రెస్ మీట్:**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా పై కేసు నమోదు చేయాల్సిందిగా కొందరు డిమాండ్ చేయడం సరికాదని మెదక్ పార్లమెంటు సభ్యుడు రఘునదందన్ రావు అన్నారు.దేశంలో నక్సలిజాన్ని ఏరిపారేయలన్న లక్ష్యంతో పని చేస్తున్న హోం మంత్రిపై అనుచిత ఆరోపణలు చేయడం సరి కాదని అన్నారు.

-పిటిసి, మెదక్

**మంత్రి దామోదర :**

రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్య రంగాలతో పాటు వ్యవసాయానికి ఎంతో ప్రాధాన్యం కల్పిస్తోందని, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.
పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలి ప్రమాణస్వీకార కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో TGIIC చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, పఠాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు , కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

– పిటిసి, సంగారెడ్డి

**కడియం శ్రీహరి:**

స్టేషన్ ఘనపూర్ ని అభివృద్ధి చెందిన నియోజకవర్గాలలో ఒకటిగా నిలిపేందుకు కృషిచేస్తున్నట్టు, మాజీ ఉప ముఖ్యమంత్రి, జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యుడు కడియం శ్రీహరి అన్నారు. ఈరోజు స్టేషన్ ఘనపూర్ మండలం తానేదార్ పల్లి గ్రామంలో సిసి రోడ్లు , ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 35లక్షలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను, ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు.

- పిటిసి జనగామ జిల్లా

**మెదక్- పద్మా దేవేందర్ రెడ్డి:**

మెదక్ లోని, నర్సింగ్ కళాశాలను మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు ఎం. పద్మ దేవేందర్ రెడ్డి ఈరోజు సందర్శించారు.ఈ సందర్భంగా కళాశాలలోని విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.అనంతరం సమస్యల పరిష్కారానికి సంబంధించి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కు వినతి పత్రం అందజేశారు.నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు కనీస మౌలిక వసతులు  కల్పించాలని అధికారులను కోరారు.

- మెదక్ జిల్లా పి టి సి

**మీ సేవ**

స్థిరాస్తులు, భూములకు సంబంధించిన స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ సేవలను ఇకపై 'మీసేవ వాట్సప్' ద్వారా సులువుగా పొందవచ్చు. డిజిటల్ సేవల విస్తరణలో భాగంగా ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాలతో కొత్త సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు మీసేవ కమిషనర్ రవికిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు.

......డెస్క్

బండి సంజయ్:

మహిళా సాధికారత గురించి మాట్లాడే పార్టీలన్నీ పార్లమెంట్‌లో , నారీశక్తి వందన్ అధినియం’బిల్లుకు మద్దతివ్వాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కోరారు. మహిళా రిజర్వేషన్ బిల్లుతో 33 శాతం రిజర్వేషన్లు వస్తాయన్నారు. రాజకీయాలకు అతీతంగా బిల్లుకు మద్దతివ్వాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు.

ఈ నెల 16 నుంచి 18 వరకూ జరిగే పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో ఈబిల్లును ప్రవేశపెట్టనున్నారు. ఈ బిల్లుతో, తెలంగాణ అసెంబ్లీలో 60 మంది మహిళలకు అవకాశాలు లభిస్తాయని బండి సంజయ్ అన్నారు.- డెస్క్